క్లుప్తంగా

చేనేతలను ఆదుకోవాలి

పుల్లంపేట : మిచాంగ్ (మిగ్ జామ్) తుపాను వల్ల పుల్లంగేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాల్లోని చేనేత మగ్గాల గుంతల్లోకి నీరు చేరాయి. దీంతో పనులు ఆగిపోయాయని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని పుల్లంపేట, సీతారాంపేట, శ్రీరాములపేట, కొత్తపేట, పుత్తనవారిపల్లి గ్రామాల చేనేత కార్మికులు కోరారు.

పరామర్శ

నందలూరు(రాజంపేట) : మండలంలోని నందలూరు మండలం సచివాలయం – 2లో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పురుషోత్తం మంగళవారం తీవ్ర అస్వస్థకు గురికాగా విషయం తెలుసుకున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి బాధితున్ని ప్రథమ చికిత్సకోసం వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరామర్శించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తనకోసం శ్రద్ధతీసుకొని స్పందించిన మండల ఎంపీపీ, ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, మెడికల్ సిబ్బందికి పురుషోత్తం ధన్యవాదాలు తెలిపారు.

పోలీసు అధికారులతో జడ్జీల సమావేశం



పోలీసు అధికారులతో సమావేశమైన జడ్జీలు

రాజంపేట : పట్టణంలోని సబ్‌కోర్టులో మంగళవారం పోలీసు అధికారులతో సబ్ జడ్జీ కేశవ, జూనియర్ సివిల్ జడ్జీ లతలు సమావేశమయ్యారు. రాజంపేట రూరల్, టౌన్, చిట్వేలి, నందలూరు, పెనగలూరు ఎస్ఐలు, సీఐలు సమావేశంలో పాల్గొన్నారు. లోక్ అదాలత్‌ను జయప్రదం చేసేందుకు అవసరమైన చర్యలుపై జడ్జీలు చర్చించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

సిద్దవటం : ఈనెల 9వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సిద్దవటం కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. సిద్దవటం కోర్టులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్దవటం, అట్లూరు, ఒంటిమిట్ట మండలాల పోలీసు స్టేషన్‌ల పరిధిలోని అన్నీ సివిల్, క్రిమినల్, కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. కావున కక్షిదారులందరూ తమతమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కక్షిదారులు వివరాల కోసం సిద్దవటం కోర్టులో సంప్రదించాలని ఆయన అన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

లక్కిరెడ్డిపల్లె : తుపాను కారణంగా ఎక్కడికి వెళ్లలేని వారిని గుర్తించి నిత్యావసర సరకులను అందించారు. మండల కేంద్రంలోని పూసల కాలనీలో నివసిస్తున్న 20 పేద కుటుంబాలకు గతంలో ఇక్కడ డాక్టర్‌గా పనిచేసిన కీ.శేలు డాక్టర్ టీఎస్ సూర్యనారాయణ రెడ్డి కుమార్తె నవిత సహకారంతో 11 రకాల నిత్యావసర సరుకులను సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి శ్రీనివాసులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, షఫీరా, సిపిఐ పట్టణ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోండి

రామాపురం : ఆడుదాం ఆంధ్ర క్రీడలను 15వ తేదీలోపు యువతీయువకులు ఆయా గ్రామ సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ హైదర్‌వలి, ఈఓపీఆర్‌డీ ఉషారాణిలు పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు యువతీ యువకులు 70శాతం క్రీడలకు పేర్లు నమోదు చేశారన్నారు. క్రీడలు నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.

అన్నదానం

రామాపురం : మండల పరిధి బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రమంలో మంగళవారం లక్కిరెడ్డిపల్లె సుధాకర్‌రెడ్డి, సుజాత పెళ్లి రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పీఎస్ హరినాథరెడ్డి తెలిపారు.

నెలకొరిగిన చింతచెట్టు

సంబేపల్లె : రెండురోజులుగా కురుస్తున్న మిచాంగ్ తుపాన్‌కు అడవి చింతచెట్టు రోడ్డుపై కూలింది. మండల పరిధిలోని అడవికమ్మపల్లెలో సోమవారం నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి చింతచెట్టు నేలకు ఒరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది. సంబేపల్లె నుంచి వడ్లపల్లెకు వెళ్లే రహదారిపై చింతచెట్టు పడటంతో ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిచిపోయాయి.

వెలిగల్లు సమాచారం

గాలివీడు : మీచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు డా. వైఎస్సార్ వెలిగల్లు ప్రాజెక్ట్‌లోకి వరద నీరు వచ్చిందని డీఈ శిరీష్ కుమార్ మంగళవారం తెలిపారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2.96077 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 115 క్యూసెక్కులుగా ఉన్నట్టు ఆయన చెప్పారు. నీటిని దిగువకు విడుదల చేయలేదని పేర్కొన్నారు.

రైతులను నిండా ముంచిన మిచాంగ్

- వందల ఎకరాల్లో పంట నష్టం
- రైతులను అన్ని విధాల ఆదుకుంటాం
- నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్
- పాల్గొన్న ప్రభుత్వ విప్ కొరముట్ల, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, నాయకులు



చిట్వేలి: నాగవరంలో పడిపోయిన అరటిపంట



మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా పీఎస్‌లు

రాజంపేట రూరల్ : మిచాంగ్ కారణంగా ఈదురు గాలులు, వర్షాలకు మండలంలో వందల ఎకరాలలో అరటి పంట దెబ్బతింది. సోమవారం రాత్రి వీచిన పెనుగాలులకు, కురిసిన వర్షానికి రాజంపేట మండలంలో 486 మంది రైతులకు చెందిన 1344 ఎకరాల అరటిపంట నేలకొరిగింది. దాదాపు రూ. 13.44 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు ఉద్యాన అధికారులు చెబుతున్నారు. పలు గ్రామాల్లో వరి, చెరకు పంటలు నెలకొరిగాయి.

జెడ్పీ చైర్మన్ ఆకేపాటి పరిశీలన

తుపానుతో దెబ్బతిన్న పంటలను మంగళవారం జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పరిశీలించారు. ముందుగా మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో కలిసి పట్టణంలోని ముకుందార్‌గడ్డ, గడ్డివీధి, బాలాజీ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి తుపాన్ వల్ల దెబ్బతిన్న డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం ఊటుకూరు గ్రామం వద్ద చక్రాల మడుగులోనికి వచ్చే వాగును పరిశీలించారు. అక్కడ నెలకొన్న విద్యుత్ సమస్యలపై విద్యుత్‌శాఖ ఎస్ఈకి సమాచారమిచ్చి మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరారు. తదనంతరం ఆకేపాడు గ్రామాలలో నేల కొరిగిన అరటి తోటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. అక్కడ నుంచి కలెక్టర్‌కు, వ్యవసాయ అధికారులకు, ఉద్యాన అధికారులకు నేలకొరిగిన అరటి తోటలపై సమాచారం అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అనంతరం అచ్చునపల్లెలో నల్లజాలమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని పూజలు జరిపారు. కాగా మండలంలో ప్రధాన చెరువు అయిన పోలి చెరువుకు పుల్లంగేరు నుంచి వచ్చే ప్రధాన కాలువలో పూడికతీత పనులను హుటాహుటిన జేసీబీతో చేపట్టి నీరు వెళ్లేందుకు ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి పనులు చేపట్టారు.

475 ఎకరాలలో పండ్ల తోటలు నేలపాలు

చిట్వేలి : మండలంలో సోమ, మంగళవారాలలో మండలంలో వాన, గాలి దాటికి 450 ఎకరాలలో అరటి, 25 ఎకరాలు బొప్పాయి, 4 ఎకరాలు చామంతి, 2 ఎకరాలు నిమ్మతోటలు నేలకొరిగాయి. నోటికాడికొచ్చిన కూడు నేలపాలైనట్లు కోతకు వచ్చిన సమయంలో పండ్లతోటలు పడిపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉద్యానవనశాఖ అధికారిణి ఆషియా, రెవెన్యూ, ఆర్‌బీకే సిబ్బందితో పండ్లతోటలను పరిశీలించారు. మొత్తం మీద రూ. 4.66 కోట్లు పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు ఆషియా తెలిపారు. వారంలోపల పూర్తిస్థాయిలో పంట నష్టం అంచనా వేయాలని ఆర్‌బీకే సిబ్బందిని ఆదేశించినట్లు ఉద్యానశాఖ అధికారిణి ఆషియా తెలియజేశారు.

అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

ఓబులవారిపల్లె : మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న అరటి, బొప్పాయి, తమలపాకు తోటల రైతులు ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. మంగళవారం ముక్కవారిపల్లి పంచాయతీలో నేలకొరిగిన పండ్ల తోటలను జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు నష్టపరిహారాన్ని గుర్తించి నివేదికలు వెంటనే అధికారులకు పంపించాలన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీషా పీఎస్‌ను ఆయన కోరారు. కాగా ముక్కవారిపల్లె, ఎస్టీ కాలనీలో ఇళ్లలోకి వర్షపునీరు చేరడంతో ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం జేసీబీ సహాయంతో గ్రామంలో నిలిచి ఉన్న వర్షపునీటిని తొలగించారు.

తుపాను బీభత్సం..

మిచాంగ్ తుపాను కారణంగా సోమవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మండల వ్యాప్తంగా 1276 ఎకరాలలో ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది. భారీ వర్షానికి తోడు ఈదురు గాలులు వీయడంతో విద్యుత్ స్తంభాలు, వృక్షాలు నేల కొరిగాయి. కోతకు వచ్చిన అరటి, బొప్పాయి, తమలపాకు తోటలు పడిపోవడంతో రైతులకు దాదాపు రూ. 8 కోట్లు నష్టం వాటిల్లింది. ఉద్యానవనశాఖ, రెవెన్యూ అధికారులు పంటనష్టాన్ని పరిశీలించారు. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. మండలంలో దాదాపు 149 ఎం.ఎం. వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ పుల్లారెడ్డి తెలిపారు.

ఉధృతంగా పారిన ఏర్లు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు మండలంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో గుంజనేరు, గుండాలేరు ఉధృతంగా నీటి ప్రవాహం కొనసాగాయి. పలు లోతట్టు ప్రాంతాలలోకి నీరు వచ్చాయి. మంగళవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పర్యటించి తగిన జాగ్రత్తలను అధికారులకు తెలియజేశారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా గుంజనేరు పరివాహక ప్రాంతంలోని నర్సరాంపేట, ధర్మాపురం, శాంతి నగర్ ప్రాంతాలలో నీరు ప్రమాదస్థాయికి చేరింది. అలాగే పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో అధికారులు కొమ్మలను జేసీబీ, క్రేన్‌ల ద్వారా తొలగించి విద్యుత్ అందుబాటులోకి తీసుకువచ్చారు. అలానే మండలంలోని కె.బుడుగుంటపల్లె, రాఘవరాజుపురం, అనంతరాజుపేట పంచాయతీలో ప్రభుత్వవిప్ పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెట్పీటీసీ రత్నమ్మ, హేమనవర్మ, మార్కెట్ చైర్మన్ సుబ్బరామరాజు, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామం కొత్తపల్లెకు చెందిన రాఘవరెడ్డి టమాట, చిక్కుడు, అనప, అలసంద పంటను సాగు చేశారు. పంట చేతికందే సమయంలో మిచాంగ్ తుపాన్ దాటికి పంట నేలమట్టమైంది.

వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టం

సిద్దవటం : మండలంలోని వివిధ గ్రామాల్లో మిచాంగ్ తుపాను ప్రభావం వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టం సంభవించిదని జిల్లా ఉద్యానాధికారి మైఖేల్‌రాజు, వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ పంటలైన వరి 11 ఎకరాలు, ఉద్యాన పంటలైన అరటి 79 ఎకరాలు, ఉల్లి 20 ఎకరాలు, చామంతి 20 ఎకరాలు, దోస 10 ఎకరాలు, బొప్పాయి 10 ఎకరాలు తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. సుమారు 145 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు.

పంట పొలాల పరిశీలన

మండలంలోని భాకరాపేట, పెద్దపల్లి, మందపల్లి, శాఖరాజుపల్లి, బాపణపల్లి, నేకనాపురం గ్రామాల్లో తుపాన్ కారణంగా దెబ్బతిన్న పొలాలను మంగళవారం కడప ఆర్డీఓ మధుసూదన్ పరిశీలించారు. నష్టపోయిన పంటల వివరాలను ఆర్డీఓ రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పర్యటిస్తారని పంటలు దెబ్బతిన్న రైతులు వారికి వివరాలను అందజేయాలన్నారు. ఇన్‌చార్జి తహసీల్దారు శంకర్‌రావు, వీఆర్ఓ నాని, రైతులు పాల్గొన్నారు.

మండలాన్ని అతలాకుతలం చేసిన మిచాంగ్

నందలూరు(రాజంపేట) : మిచాంగ్ తుపాను సోమవారం సృష్టించిన బీభత్సానికి నందలూరు మండలం అతలాకుతలమైంది. గాలి, వర్షానికి అరటి, వరి పంటలను పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తుపాను కారణంగా మండలంలో 100 ఎకరాల్లో వరి, 4 ఎకరాల్లో అరటి పంటలు దెబ్బతిన్నాయని అధికారులు అంచనా వేశారు. ఎల్లంరాజుపల్లిలో విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో సర్పంచ్ శిరీషా రెడ్డి, నరసింహా రెడ్డిలు యుద్ధప్రాతిపదికన కూలిన చెట్లను తొలగించి, విద్యుత్‌ను సరఫరా చేయించారు. ఖాదర్‌వలి దర్గాలోని వందల ఏళ్ల చింతచెట్టు కూలిపోయింది. ఆడపూరు సమీపంలోని గురుకుల పాఠశాల సమీపంలో రహదారిపై వృక్షం నేలకొరిగింది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రజలు, రైతులు కోరుకుంటున్నారు.

గ్రామం నీట మునగకుండా సహాయక చర్యలు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణరాజుపేట గ్రామంలో తుపాను కారణంగా రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో విపత్తు ఏర్పడి గ్రామంలోకి నీరు వచ్చే హెచ్చరికలు ఉండటంతో గ్రామ వలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అప్రమత్తమై ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పెద్దఎత్తున సహాయ చర్యలు చేపట్టారు. ఉదయం నుండి గ్రామ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ కరీముల్లా ఖాన్, ఈఓపీఆర్‌డీ సతీష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి గ్రామ ప్రజలను సురక్షితంగా కాపాడారు.

ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుంది

రైల్వేకోడూరు : గత రెండు రోజులుగా మిచాంగ్ తుపాను ద్వారా వర్షాలు ఈదురు గాలులకు నష్టపోయిన అరటి, బొప్పాయి, మామిడి ఇతర పంటల రైతులను వారం రోజులలోపు నష్టపరిహారం అందించి ఆదుకుంటామని మంగళవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఓ.కొత్తపల్లె, వీపీఆర్ కండ్రిగ ఇతర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌తో కలిసి కొరముట్ల పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇది వరకే తక్షణం సీఎం జగన్ దృష్టికి వివరాలు తీసుకువెళ్లి వెనువెంటనే రైతులను ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో 3వేల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం ఏర్పడినట్లు ప్రాథమిక అంచనాల ప్రకారం తెలుస్తోందన్నారు. ఇప్పటివరకూ దాదాపు రూ.30కోట్లకు పైగా నష్టం జరిగిందని తేలిందన్నారు. నష్టం మరింత పెరిగే అవకాశముందన్నారు. అనంతరం అనంతరాజుపేట పంచాయతీలోని రామయ్యపాళెం ఎస్టీకాలనీ పోయే దారి గుంజనేరు ప్రవాహానికి కొట్టుకుపోవడంతో పరిశీలించారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, హేమనవర్మ, శ్రీనివాసులరెడ్డి, సుబ్బరామరాజు, సుధాకర్‌రాజు, జెట్పీటీసీ రత్నమ్మ, తహసీల్దారు రామ్మోహన్, ఎంపీడీఓ జాషువాలు పాల్గొన్నారు.

స్తంభించిన రాకపోకలు

చిట్వేలి : చిట్వేలి – రాపూరు ప్రధాన రహదారిలో రాజుకుంట క్రాస్ రోడ్డువద్ద లోలెవల్ బ్రిడ్జి పొర్లుతుండడంతో నెల్లూరు – రాజంపేటకు రాకపోకలు స్తంభించాయి. అలాగే చిట్వేలి-రైల్వేకోడూరు రహదారిలోని సిద్దారెడ్డిపల్లి సమీపంలో గొట్టిమాను రిజర్వాయర్ అలుగు నీటి ఉధృతి వల్ల లోలెవల్ బ్రిడ్జి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాన, గాలి దాటికి రోడ్లపై వృక్షాలు పడిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి తాగునీటికి ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చింది. అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరించారు. కాగా మండలంలో 246 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది.

పుల్లంపేట : మిచాంగ్ తుపాను వల్ల దెబ్బతిన్న పంటలను మంగళవారం మండలంలోని అనంతంపల్లి, రంగంపల్లి గ్రామాలలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఎవరూ అధైర్యపడరాదని ధైర్యం చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు త్వరితగతిన ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, జేపీసీ కన్వీనర్ హరినాథరెడ్డి, మల్లికార్జున రెడ్డి, రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితరైతులకు నష్టపరిహారం

రాజంపేట : మిచాంగ్ తుపాను బాధితరైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టరు గిరీషా పీఎస్ అన్నారు. మంగళవారం రాజంపేట మండలంలోని ఆకేపాడు, శ్రీరంగరాజుపురంలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటితో కలిసి దెబ్బతిన్న అరటితోటలను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం అంచనాల వివరాలను యుద్ధప్రాతిపదకన సిద్ధం చేయాలని ఉద్యాన, వ్యవసాయ అధికారులకు ఆదేశించామన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.27వేల నష్టపరిహారం ఇస్తామన్నారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి మాట్లాడుతూ గత మూడురోజులుగా మండలంలో ప్రకృతి బీభత్సానికి అరటితోటలు నేలకూలయాన్నారు. పంటనష్టం అంచనాలు పదిరోజులోపు సేకరించి జిల్లా కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి పంపి నష్టపోయిన రైతులందరికి పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్డీవో రామకృష్ణారెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖాధికారి రవిచంద్రబాబు పాల్గొన్నారు.

వానలకు నేలకూలిన ఇల్లు

రాయచోటి టౌన్ : గత రాత్రి కురిసిన వానలకు ఎస్ఎన్ కాలనీలో వెంకటరమణ అనే వ్యక్తి నివాసం ఉండే ఇల్లు కూలిపోయింది. దీంతో ఇంటిలోని వస్తువులు, సరుకులు పూర్తిగా ధ్వంసమయ్యాయని బాధితుడు అధికారులకు తెలిపారు. విషయం తెలుసుకొన్న వీఆర్ఓ వినీలా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి జరిగిన నష్టాన్ని నమోదు చేశారు.

ఒంటిమిట్ట : మండలంలో మిచాంగ్ తుపాను కారణంగా సోమవారం రాత్రి, మంగళవారం ఉదయం కురిసిన గాలివానకు పలు గ్రామాలల్లో పంటలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫారాలు నేలకూలి నష్టం తెచ్చిపెట్టాయి. 3ట్రాన్స్‌ఫారాలు, 9విద్యుత్ స్తంభాలు నెలకు కూలాయి. మండలంలో 25 ఎకరాల వరి, 100 హెక్టార్లలో పండ్ల తోటలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు.

చిన్నమండెం : తుపాను కారణంగా మండల వ్యాప్తంగా రైతులకు నష్టం వాటిల్లింది. కరువుతో అరకొర బోర్ల కింద నీరుతో కొద్దోగొప్పో సాగు చేసిన టమాట పంట తుపాను కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోత దశలో ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. టమాటకు మార్కెట్‌లో మంచి రేటు పలకడంతో రైతులు మండలంలో టమాటను సాగు చేశారు. వర్షాలకు టమాట పంట పూర్తిగా దెబ్బతింది. అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వర్ష బీభత్సం

పెనగలూరు(ఓబులవారిపల్లె) : మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సోమవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తమై ప్రతి గ్రామంలో తమ సిబ్బందిని నియమించారు. తహసీల్దార్ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సోమవారం రాత్రి గ్రామాలలో పర్యటించి ప్రజల ఇబ్బందులపై ఆరాతీశారు. పలు ప్రాంతాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. అధికారులు రైతులకు వాటిల్లిన నష్టంపై నివేదికను సిద్ధం చేస్తున్నారు. కాగా మండల వ్యాప్తంగా విద్యుత్‌శాఖకు రూ. 50 లక్షలు మేర నష్టం వాటిల్లిందని ఏఈ షఫీ తెలిపారు. 48 విద్యుత్ స్తంభాలు, 28 ట్రాన్సుఫార్మర్లు తుఫాన్‌కు దెబ్బతిన్నాయన్నారు. గుంజన నది ఉప్పొంగడంతో కొండూరు గ్రామానికి వెళ్లేందుకు దారిలేకపోవడంతో అధికారులు ఇబ్బందులు పడ్డారు. నెల్లూరు రహదారిలో భారీ వృక్షం నేలకూలడంతో తహసీల్దార్ శ్రీధర్‌రావు జేసీబీ సాయంతో వృక్షాన్ని తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూశారు. పెనగలూరు ఎస్సీ హాస్టల్‌లో ప్రహరీ గోడ పడిపోయింది.



నందలూరు మండలంలో సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఎంపీపీ మేడా



రాజంపేట : నందలూరులో నేలకొరిగిన అరటిచెట్లు



సిద్దవటం: పెద్దపల్లిలో అరటి పంటను పరిశీలిస్తున్న అధికారులు మైఖేల్‌రాజు, రమేష్‌రెడ్డిలు



చిన్నమండెం : టమాటా పంటలో చేరిన వర్షపునీరు



ఓబులవారిపల్లె : ఈదురుగాలులకు నేలకొరిగిన రేకులషెడ్డు

రైతులను సకాలంలో ఆదుకుంటాం



అధికారులతో మాట్లాడుతున్న మేడా

రాజంపేట : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి మిచాంగ్ తుపాను వల్ల నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని తీసుకెళ్తానని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి చెప్పారు. మంగళవారం నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతుల వివరాలు, అంచనాలు తయారుచేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న రైతాంగాన్ని సకాలంలో ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానన్నారు. రాజంపేట మండలంలో హెచ్.చెర్లోపల్లె, కొత్తపల్లె, ఆకేపాడు, వరదయ్యగారిపల్లె, పెద్దంకారంపల్లె, పులపుత్తూరు గ్రామాలతోపాటు నియోజకవర్గంలోని పలు మండలాల అధికారులతోను, రైతులతో మాట్లాడినట్లు వివరించారు.

కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే

జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌తో ఎమ్మెల్యే మేడా ఫోన్‌లో మాట్లాడారు. అరటి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

మహాసభను విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్ : ఈ నెల 10వ తేదీన విజయవాడలోని జింఖానా మైదానంలో నిర్వహించే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ ప్రథమ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ ఎం.రామమూర్తి నాయక్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని మహిళా సమాఖ్య సభా భవనంలో అసోసియేషన్ అన్నమయ్య జిల్లా నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ నిర్వహణపై పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేలాది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రైవేట్ ఏజెన్సీలను రద్దు చేసి ఆప్కాస్ అనే సంస్థ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించారన్నారు. ఈ సభ వేదిక నుంచి ముఖ్యమంత్రికి తమ ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వివరించారు. సభకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం జగన్‌ను గెలిపించుకుందాం

చిన్నమండెం : రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మంగళవారం వండాడి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ముసల్‌రెడ్డి, రంగారెడ్డి, చుక్కా అంజనప్పలు హాజరై మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని సూచించారు. కార్యక్రమంలో వెంకటశివారెడ్డి, నాగిరెడ్డి, ధనుష్కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, రామాంజి, చంద్ర, రమణ, అధికారులు పాల్గొన్నారు.

గాలివీడు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరూ కలిసి మరోమారు అవకాశాన్ని కల్పించాలని వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కే), వెంకటరెడ్డిలు, వైస్ ఎంపీపీ- 2 గాలి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు-3 సచివాలయంలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిద్దయ్య, వెంకటయ్య, సూరి, సుబ్బారెడ్డి, సచివాలయం కన్వీనర్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

నందలూరు(రాజంపేట) : కడప – చెన్నై ప్రధాన రహదారిలోని నందలూరు కన్యకాచెరువు కట్ట పరివాహక ప్రాంతంలో సుందరీకరణ కోసం పార్కు ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని ఇరిగేషన్ ఈఈ వెంకట్రామయ్య, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కరీముల్లాఖాన్, జేఈ సాయి కిషోర్, సీనియర్ నాయకులు ఆర్కుగం విశ్వనాథ్, పెనుబాల నాగసుబ్బయ్య, కాకి చంద్ర, మోహన్, సుబ్బారెడ్డి, బెస్తసంఘం నాయకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ పాలన నుంచి దేశాన్ని కాపాడుకుందాం'

రాయచోటి అర్బన్ : మతోన్మాద బీజేపీ పరిపాలన నుంచి దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయన్నారు. బీజేపీ నుంచి దేశాన్ని రక్షించుకునే అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎ.రామాంజులు, పి.శ్రీనివాసులు, వెంకటరామయ్య, రవికుమార్, రాజేశ్వరి, ఏ.వి.రమణ, భాగ్యలక్ష్మి, ఓబులమ్మ, సుబ్రమణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

చెయ్యేరులోకి వరదనీరు

రాజంపేట : చెయ్యేరులోకి 5,600 క్యూసెక్కులు వరదనీరు ప్రవాహించే అవకాశాలు రాత్రికి ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి వరదనీటి ప్రవాహం పెరుగుతోందన్నారు. చెయ్యేరు పరివాహక ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్పారు.

చెరువుకి వెలిగల్లు నీరు

రామాపురం : వైఎస్సార్ వెలిగల్లు ప్రాజెక్టు నుంచి చిట్లూరు పెద్దచెరువుకు మంగళవారం నీరు చేరాయి. గ్రామస్తులు గంగమ్మకు పూజలు చేశారు.

పెండింగ్ పనులకు మోక్షం

రాయచోటి : జిల్లా కేంద్రానికి మణిహారంలా ఉన్న రింగ్ రోడ్డు పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు కావడంపై ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పెండింగ్ పనుల పూర్తిపై ఆయన స్పందించారు. రింగ్ రోడ్డు నిర్మాణంలో కొన్ని కారణాల రీత్యా పెండింగ్‌లో ఉన్న మదనపల్లి మార్గంలోని రింగ్ రోడ్డు, చెన్నముక్కపల్లె వద్ద పెండింగ్ పనులు, ఎస్ఆర్ కళ్యాణ మండపం సమీపాన ఉన్న రింగ్ రోడ్డు పనులకు సంబంధించి భూసేకరణకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. వీటి నిర్మాణాలను పూర్తిచేసేందుకు రూ.4.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. న్యాయస్థానంలో వ్యాజ్యాన్ని వేసిన వారిచేత ఉపసంహరింపజేసి, వారికి అందజేయాల్సిన పరిహారాన్ని ఇవ్వడంతోపాటు మిగిలిన రూ. 1.5 కోట్ల నిధులతో పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులను చేపడతామన్నారు. త్వరలోనే ఈ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పట్టణానికి పశ్చిమ భాగాన ఉన్న రింగ్ రోడ్డు ఎన్‌హెచ్‌లోకి పోయిందన్నారు. ఎన్‌హెచ్ అధికారులు మదనపల్లె రోడ్డు బ్యాలెన్స్ డబ్బులు చెల్లిస్తారన్నారు. అలాగే పట్టణంలోని ఠాణా దగ్గర ఎన్‌హెచ్‌కు సంబంధించి మిగిలిన పనులపై అధికారులపై ఒత్తిడి తేవడంతో అది కూడా పరిష్కారమైందన్నారు. ఠాణా దగ్గర బ్యాలెన్స్ సిమెంట్ రోడ్డు, ఠాణా నుంచి మాసాపేట రోడ్డు లో ఉన్న బ్యాలెన్స్ రోడ్డు పనులను ఒకటిన్నర నెలలోగా పూర్తి చేస్తామన్నారు. ప్రతి పనిని సాధించాలన్న తపనతో అలుపెరగకుండా కృషి చేస్తున్నామ న్నారు. జీఓ విడదల చేయడంపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి, సహకరించిన సీఎం కార్యదర్శి ధనుంజయరెడ్డిలకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా



ప్రొసీడింగ్స్ పత్రాన్ని అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి

రాజంపేట టౌన్ : ప్రమాదవశాత్తు గత నెల 12వ తేదీ రక్షణ కవచం లేని ట్రాన్స్‌ఫార్మర్ తగిలి మృత్యువాత పడ్డ శ్రీనివాసులు కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. అవ్వకు బదులు పారిశుధ్య పనులకు వచ్చి విద్యుదాఘాతంతో శ్రీనివాసులు మృతి చెందిన విషయం విధితమే. కాగా విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ పోలా కృషి ఫలితంగా నెల రోజులలోపే మృతుడి తల్లి ఈశ్వరమ్మ ఖాతాలో నగదు కూడా జమ అయ్యింది. నగదుకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

సస్పెండ్ అయిన ఉద్యోగుల వివరాలు తెలపండి

రాజంపేట : రాజంపేట డివిజన్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సస్పెన్షన్, డిసిమిస్, క్రమశిక్షణచర్యలు తీసుకోబడిన ఉద్యోగుల వివరాలను డ్రాయింగ్ డిస్బరింగ్ ఆఫీసర్ల (డీడీఓ)లను ప్రభుత్వ ఆదేశాల మేరకు కోరామని రాజంపేట తాలుకా ట్రెజరీ సహాయ ఖజానా అధికారి సయ్యద్ అమానుద్దీన్ మంగళవారం ఇక్కడి విలేకర్లకు తెలిపారు. డీడీఓ తమ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఏమైనా అభియోగాలు ఉన్నచో వారి వివరాలను వెంటనే తెలియజేయాలన్నారు. డీసీడీబీ, ఆర్‌సీడీబీ, రీకన్సిలియేషన్‌లను ఆన్‌లైన్ పే రోల్ హెచ్ఆర్‌బీలో, సీఎఫ్ఎంఎస్‌లో వెంటనే నమోదు చేసి తెలపాల్సిందిగా కోరామన్నారు. ఈ నిబంధనలు పాటించని పక్షంలో డిసెంబరు –2023 నెలకు జీతం బిల్లులు, ఎటువంటి బిల్లులు ఆమోదించబడవని ఆయన తెలిపారు.